ప్రజాశక్తి

బుధవారం 26 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

మోడీ ప్రభుత్వాన్ని సాగనంపకపోతే..

జనం బతకడం కష్టమే..

- జగన్, చంద్రబాబు.. మోడీకి తొత్తులయ్యారు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి

ప్రజాశక్తి-మార్కాపురం

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలన సాగిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపకపోతే జనం బతకడం కష్టమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి చెప్పారు. 'మోడీని దింపాలి-దేశాన్ని కాపాడాలి' అనే నినాదంతో స్థానిక అమ్మవారిశాల బజారులో సిపిఎం-సిపిఐ సంయుక్తంగా చేపట్టిన బహిరంగ సభకు సిపిఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా రమాదేవి ▶ 2లో

ప్రజా సమస్యలపై

బాధ్యతాయుతంగా పనిచేయండి

- తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు
- సిఎం దృష్టికి నిధుల సమస్య
- అధికారులకు ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున ఆదేశం

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. ఆయన అధ్యక్షతన జిల్లా సమీక్షా మండలి సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో మంగళవారం జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ దినేష్‌కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఈ వేసవిలో తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. నిధుల సమస్య ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళతానన్నారు. గడపగడపకూ కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ఆదేశించారు. 'పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఇసుక విషయంలో పేదలకు ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

చొక్కా ఎందుకు చించుకుంటాడు.?

- మంత్రి సురేష్ కడిగిన ముత్యం
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి శ్రేణులే మంత్రి సురేష్ చొక్కా చించి.. నిందలు తమపై వేసి.. బతికేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున చెప్పారు. మూడు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు మంత్రిగా పనిచేసిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఎందుకు చొక్కా చించుకుంటారని ప్రశ్నించారు. ఒంగోలులో మంగళవారం జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. యర్రగొండపాలెంలో మంత్రి సురేష్‌పై టిడిపి శ్రేణులు చేసిన రాళ్ల దాడి క్రూరమైన నీచమైన చర్యగా అభివర్ణించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ ఉన్నత విద్యావంతుడని, రాజకీయాలలో తనకంటూ సుస్థిర స్థానం కలిగి దళిత జాతిలో మేటి అయిన మంత్రి జిల్లాలో కడిగిన ముత్యమని తెలిపారు. తాము చదువుకున్నామని, జ్ఞానవంతులమని, చొక్కా విప్పాలని ▶ 2లో

ఎవరి పాపాన వాళ్లే పోతారు..!

- కొండపిలో వ్యక్తులు కాదు.. పార్టీ గెలవాలి
- సీఎం స్థాయి లోనే సమన్వయం చేయాలి..
- కారుమంచిలో మాజీ మంత్రి బాలినేని వ్యాఖ్యలు

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-టంగుటూరు

దేవుడున్నాడని.. ఎవరి పాపాన వాళ్లే పోతారని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం మండలంలోని కారుమంచి గ్రామంలో ఏర్పాటు చేసిన సూరం రమణారెడ్డి విగ్రహావిష్కరణ సభకు విచ్చేసి.. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కొండపి నియోజకవర్గ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. బాలినేని మాట్లాడుతూ వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాయిలోనే కొండపి నియోజకవర్గ సమావేశం ఏర్పాటుచేసి.. నాయకులను సమన్వయం చేయాల్సి ఉందన్నారు. కొండపి నియోజకవర్గంలో గ్రూపుల పోరుతోనే వైసీపీ రెండు సార్లు ఓటమి పాలైందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సారి కొండపిలో వైసీపీ జెండా ఎగరాల్సిందేనని, అందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలనూ చేస్తామని చెప్పారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ వ్యక్తులు కాదని, పార్టీ గెలవాలని, అది జరిగితేనే అందరికీ న్యాయం చేకూరుతుందని సమావేశానికి విచ్చేసిన వైసీపీ నాయకులకు హితవు పలికారు. ఇదే గ్రామానికి ▶ 2లో

జనం బతకడం కష్టమే..

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ఈపాటికే నిత్యావసరాల ధరలు పెరిగాయన్నారు. పన్నుల భారం పెరిగిందన్నారు. కార్పొరేట్లకు మాత్రం పన్నుల భారం లేకపోగా రాయితీలతో దోచిపెడుతున్నారన్నారు. మోడీ అనూయాయులు అంబానీ, అదానీలకు ప్రజల సంపద దోచిపెడుతున్నా.. రాష్ట్ర పరిధిలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబునాయుడు ఏమాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు. సిఎం జగన్‌తో పాటు చంద్రబాబుకు కూడా కేసుల భయం పట్టుకున్నందునే ఇద్దరూ మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు ఏమైనా పర్వాలేదన్నట్లుగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల పెద్దలు వ్యవహరించడం సరికాదన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమతో వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, లాభాలు వచ్చే పరిశ్రమను తక్కువ మొత్తానికి కట్టబెట్టాలని, తద్వారా స్వలాభాన్ని పెంచుకోవాలని బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తోందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో మత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందన్నారు. జనం ఐక్యంగా ఉండటం బిజెపికి ఇష్టం లేదన్నారు. హిందువులు, ముస్లిములు, క్రిస్టియన్లు దేశంలో ఐఖ్యంగా ఉంటే వారి ఆటలు సాగవన్నారు. అందుకే మతం పేరుతో, కులం పేరుతో బిజెపి గొడవలు సృష్టిస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ భారాల వెనుక కేంద్రం ఉందన్నారు. సిఎం జగన్ కూడా దానికి తందానా అంటున్నాడన్నారు. విద్యుత్ చార్జీల భారం రాబోవు కాలంలో మరింతగా ఉండబోతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో మోడీని గద్దె దింపాలని, దేశాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గాలి వెంకటరామిరెడ్డి, ఎం రమేష్, సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, సిపిఐ జిల్లా నాయకులు షేక్ కాశిం, చిత్తారి పెద్దన్న, కె కోటేశ్వరరావు, ఆర్ వెంకటరావు, సిపిఎం నాయకులు డికెఎం రఫి, పందీటి రూబెన్ పాల్గొన్నారు.

ఎవరి పాపాన వాళ్లే పోతారు

(మొదటిపేజీ తరువాయి)

చెందిన ఒక వ్యక్తికి సీఎం జగన్ రాష్ట్రస్థాయి పదవి ఇచ్చి గౌరవించి.. ఆదాయం చేకూరిస్తే అవసరం తీరాక ఆయన ఏదేదో మాట్లాడుతున్నాడని బాలినేని అసహనం వ్యక్తం చేశారు. అదే సమయంలో గ్రామస్తులు పలువురు ఆయన లాంటి అవినీతిపరుడు ఎవరూ లేరని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిని ఉద్దేశించి ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలినేని జోక్యం చేసుకుని 'దేవుడు ఉన్నాడు.. ఎవరి పాపాన వాళ్లే పోతారు' అని గ్రామస్తులతో అన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, టంగుటూరు ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, మండల వైసీపీ అధ్యక్షులు సూదనగుంట శ్రీహరిరావు, సీనియర్ నాయకులు సూదనగుంట నారాయణ, వైసీపీ రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షులు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, కొండపి ఏఎంసి చైర్మన్ ప్రతినిధి గోగినేని వెంకటేశ్వర్లు (జీవీ), నాయకులు బాలినేని వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రమణారెడ్డి వారసులకే వల్లూరమ్మ చైర్మన్ పదవి..

మండలంలోని కారుమంచి గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు సూరం రమణారెడ్డి వారసులకే ఈ దఫా వల్లూరమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ పదవి కేటాయించేలా కషి చేస్తానని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కారుమంచి గ్రామంలో సూరం రమణారెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని బాలినేని శ్రీనివాసరెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఆవిష్కరించారు.

నేడు వీరాంజనేయ వార్షికోత్సవ తిరుణాళ్ల

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్: మండలంలోని పెద్ద అంబడిపూడి గ్రామంలో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి 40వ తిరునాళ్ల కార్యక్రమం బుధవారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఆకుపూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అర్చకుడు గుడిమెల్ల పవన్ కుమార్ తెలిపారు. తిరణాల సందర్భంగా వైసిపి, టిడిపిలు చెరొక ప్రభను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. వీటితోపాటు కోలాటాలు, చెక్కభజనలు కూడా ఉంటాయని అన్నారు.

పాఠశాలలో సిబ్బందితో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ రవిచంద్ర

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

హ్యూమన్ చైల్డ్ వెల్ఫేర్ స్టేట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రవిచంద్ర మంగళవారం మండల పరిధిలోని ఏడుగుండ్ల పాడు గ్రామ పంచాయతీలోని ఎంపిపి పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులను తరగతుల వారీగా పరిశీలించారు. వారి ఆరోగ్యం, దృఢత్వం, నాడు, నేడు పనులలో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రాప్ అవుట్ విద్యార్థులు, వాటికి కారణాలు తదితర అంశాలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపీడీఓ వై శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దాసరి శిల్ప సౌందర్య, మండల వ్యవసాయాధికారి కే రమేష్ బాబు, ఎంఇఓ ఎంవిఆర్ ఆంజనేయులు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఇ మహేంద్రరెడ్డి, పంచాయతీ రాజ్ ఏఇ సునీల్‌కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై బాధ్యతాయుతంగా పనిచేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చూడాలన్నారు. స్థానిక వాగుల నుంచి ఇళ్ల అవసరాల కోసం తీసుకెళుతున్న ఇసుకను జెపి సంస్థ ప్రతినిధులు అడ్డుకుని ఇబ్బందులు కల్పిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారని, ఈ విషయంలో జె.పి. ప్రతినిధులకు నిర్ధిష్ట ఆదేశాలు ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ తాగునీటి ఓ అండ్ ఎం పనులను నిర్లక్ష్యంగా చేసవారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. నాగార్జున సాగర్ నుంచి రావాల్సిన నీటి వాటాను తీసుకొని సిపిడబ్ల్యు పథకాలకు నింపే విషయంలో ప్రజాప్రతినిధుల దృష్టికి అధికారులు తీసుకెళ్లాలన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌తో నిర్వాసితులవుతున్న అర్హులైన ప్రతి కుటుంబానికీ న్యాయం చేసేలా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు.

జిల్లా అభివృద్ధికి చర్యలు

ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేసి జిల్లాను ముందుకు నడిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే టి.జె.ఆర్.సుధాకర్‌బాబు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా నియోజకవర్గంలోని పేర్నమిట్టలో అర్హులుగా గుర్తించిన 3 వేల మందికి ఒంగోలు మండల పరిధిలో స్థలాలు ఇవ్వాలని అధికారులు యోచిస్తున్నారని, పేర్నమిట్టలోనే స్థలం చూసి పట్టాలు ఇవ్వాలని కోరారు.

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ అమత్ పథకంలో మంజూరైన పనులను చేపట్టడానికి అధికారులు త్వరగా టెండర్ నోటిఫికేషన్ ఇచ్చేలా చూడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కె. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, పశువులకు నీటి అవసరాలను తీర్చేలా ఆర్.డబ్ల్యు.ఎస్., పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసిన వారికి బిల్లులను త్వరగా క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కనిగిరికి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ గిద్దలూరుకు నీళ్ల కోసం గొట్టిపడియ వద్ద మోటార్లు బిగించడానికి ప్రభుత్వం నుంచి అనుమతి ఇప్పించాలని మంత్రి సురేష్‌ను కోరారు. కొమరోలు, బేస్తవారిపేట పరిధిలోని అటవీ ప్రాంతాన్ని ఒంగోలు డివిజన్లో కలపడం సరికాదన్నారు. సమావేశంలో జెసి కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్ఓ ఆర్.శ్రీలత, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో అజయ్‌కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చొక్కా ఎందుకు చించుకుంటాడు.?

(మొదటిపేజీ తరువాయి)

ఎవరికి ఉంటుందని తెలిపారు. యర్రగొండపాలెంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముందు నిలబడి టిడిపి నేతలతో మంత్రి సురేష్‌పై చేసిన దాడిని దళిత లోకం మరచిపోదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాజకీయాలలో సుస్థిర స్థానం ఉందని, మళ్ళీ ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మళ్ళీ బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, చీమకుర్తి జడ్పీటిసి వేమా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిడమానూరులో వైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని నిడమానూరులో కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం వారి సహకారంతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు రామాంజనేయులు, రాణి సుమారు 300 మందికి కంటికి సంబంధించిన పరీక్షలతోపాటు ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి గుండె, కిడ్నీ, విష జ్వరాలు లాంటి వ్యాధులకు తగు జాగ్రత్తలు చెప్పారు. రోగ నిర్ధారణ జరిగిన 60 మంది పేషంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం

వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టరు

అందిస్తామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రచారం

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

ఈ నెల 30వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో నిర్వహించనున్న ప్రచారభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని మండలంలోని పేర్నమిట్టలో మంగళవారం కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు

కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులు

విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి చినబాబు, బీవీ రమణ, టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కిలో గరిష్ట ధర రూ.200

ప్రజాశక్తి-మద్దిపాడు

పొగాకు కిలో గరిష్ట ధర రూ.200 పలికినట్లు వెల్లంపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణధికారి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం 907 పొగాకు బేళ్లు అమ్మకానికి రాగా 826 బేళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వివిధ కారణాల వలన 81 బేళ్లు తిరస్కరించామని తెలిపారు. కిలో పొగాకు కనిష్ఠ ధర రూ.160 పలికింది. సరాసరి రూ.193-80పైసలు పలికింది.

10వ తరగతి (ఎస్.ఎస్.సి) ధ్రువ పత్రము పోయినది

ప్రకాశం జిల్లా పొదిలి మండలం గోగినేని వారి పాలెం గ్రామానికి చెందిన కొండ్రగుంట హేమంత్ తండ్రి శ్రీనుకు చెందిన 10వ తరగతి (ఎస్.ఎస్.సి) ధ్రువపత్రం ఇటీవల గ్రామము నుండి ఆటోలో పొదిలికి వచ్చుచున్న సందర్భముగా మార్గమధ్యంలో పోయినవి. 2020-21 విద్యా సంవత్సరంలో పొదిలి ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న బేరింగ్ రోల్ నెంబర్ : 2116145875 గల ధ్రువపత్రం దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కొండ్రగుంట హేమంత్, తండ్రి శ్రీను,
గోగినేనివారిపాలెం గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
సెల్ : 9490176285.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్.నెం.141/2020

ఏనుగంటి శాంతయ్య .....వాది
వర్సెస్
గద్దె విజయకుమార్ ....ప్రతివాది
టు,
గద్దె విజయకుమార్,తండ్రి రాములు
ఆవులమంద గ్రామం,కురిచేడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రాంసరీనోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారు నోటీసు నిమిత్తం ఆర్డరు వేసియున్నారు. కావున మీ హాజరు నిమిత్తం తేది 18-05-2023 న వాయిదా ఉన్నది. ఆ రోజు మీరు స్వయముగాని లేదా లాయరు ద్వారాగాని పై కోర్టునకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో దావాని మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టువారి అనుమతితో)

వాయిదా తేది : 18-05-2023 ఇట్లు
వి.రంగా, బి.ఎ, బి.ఎల్.,
అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : 98495 67355

శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయం
మణికేశ్వరం గ్రామం,అద్దంకి మండలం,బాపట్ల జిల్లా .

e-Procurement Tender
NIT NO.TTD- 62021(31)/122/2021-EE VI SEC Dt:30.06.2022

3 అంతస్తుల రాజగోపురం నిర్మాణం (టి.టి.డి నిధులతో) కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https:// tender. apeprocurement. gov. in వెబ్ సైట్ ను చూడగలరు.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్

ప్రజాశక్తి-పంగులూరు

జగనన్న లేఅవుట్లలో పట్టాలు పొందిన లబ్ధిదారులందరూ, కాలనీ ఇళ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి, పంగులూరు మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ కోరారు. మంగళవారం మండలంలోని బయట మంజులూరు, కొండమూరు, రేణింగవరం, పంగులూరు, ముప్పవరం గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లలో పీడీ ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులను కలిసి వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఇల్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఉన్న ఇబ్బందులను అధికారులు వారిని అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీలలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం లబ్ధిదారులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. 1,80,000 రూపాయల రుణ సౌకర్యంతో పాటు ఉచితంగా ఇసుకను ఇస్తున్నామని, ఇవి కాక డిఆర్‌డిఏ ద్వారా 35 వేల రూపాయలు బ్యాంకు రుణం కూడా ఇప్పిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అధికారులు కూడా లబ్ధిదారులకు ఉన్న సమస్యలను తెలుసుకొని, వారిని ఉత్సాహపరిచి ఇల్లు నిర్మించుకునేందుకు కృషి చేయాలని కోరారు.

బుడబుక్కల సామాజిక వర్గ ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

జగనన్న కాలనీలోకి మేం వెళ్లం

- బుడబుక్కల సామాజికవర్గ మహిళలు

జగనన్న లేఅవుట్లో ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లోకి తాము వెళ్లమని, పంగులూరు గ్రామంలోని బుడబుక్కల సామాజికవర్గ మహిళలు అధికారులకు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పక్కన నివాసం ఉంటున్న బుడబుక్కల సామాజిక వర్గం ప్రజల దగ్గరకు, అధికారులు వెళ్లి ఇక్కడ స్థలాన్ని ఖాళీ చేసి జగనన్న కాలనీలో నిర్మించుకోవాలని కోరారు. అందుకు మహిళలు మాట్లాడుతూ, తాము ఈ స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లమని, అక్కడ మాకు వాస్తు బాగాలేదని, అక్కడ మా పందులకు గూళ్లు కడితే అక్కడ పందులు మొత్తం చనిపోయాయని, అందువలన తాము అక్కడకు వెళ్లమని అధికారులకు జవాబు చెప్పారు. ఆరోగ్య కేంద్రం పక్కన పందులు తిరగటం సరయింది కాదని, ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రయత్నించాలని, ఏదో ఒకటి చేద్దామని గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాదు వారితో చెప్పి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, తహశీల్దారు పద్మావతి, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్, పంగులూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మల్లికార్జునరావు, సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ రామారావు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనంతలక్ష్మి, సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిమ్ సిగ్నల్ ఆపి.. ఆపై నగదు దోచి..

రూ.1.13 లక్షలు కాజేసిన సైబరు నేరగాళ్లు

ప్రజాశక్తి-జరుగుమల్లి

కొత్తగా తీసుకున్న సిమ్‌కార్డు సిగ్నల్ ఆపి ఆపై బ్యాంకు ఖాతాలోని రూ.1.13 లక్షల నగదును సైబరు నేరగాళ్లు దోచుకున్న సంఘటన జరుగుమల్లి మండల పోలీసు స్టేషను పరిధిలో జరిగింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, భాదితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మూలె వెంకటేశ్వరరెడ్డి ఒంగోలు సమీపంలోని ఓ కళాశాలలో ఇంజనీరింగు చదువుచున్నాడు. ఏప్రిల్ 5వ తేదీన ఒంగోలులోని చర్చి సెంటరు సమీపంలో ఓ సిమ్ కార్డు కొనుగోలు చేశారు. ఆ కార్డు పని చేయకపోవడంతో మరుసటి రోజు అదే నంబరుపై మరో సిమ్ కార్డు తీసుకున్నారు. అదీ పని చేయకపోవడంతో మూడో సిమ్ కార్డు తీసుకున్నారు. ఈ సమయంలో మూడు సార్లు సిమ్ కార్డు కోసం వేలిముద్రలు ఇచ్చారు. మండలంలోని నర్సింగోలులోని కెనరా బ్యాంకులో వెంకటేశ్వరరెడ్డి బ్యాంకు ఖాతాకు ఫోన్ నెంబరును అప్‌డేట్ చేసేందుకు బ్యాంకుకు వెళ్లడంతో బ్యాంకు సిబ్బంది రూ.59 చార్జి అవుతుందని, బ్యాంకు ఖాతాలో ఒక్క రూపాయి మాత్రమే నగదు వున్నట్లు తెలిపారు. అప్పటికే విక్రయించిన పొగాకుకు సంబంధించి రూ.1.13 లక్షల నగదు జమ అయ్యాయని వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. దీంతో బ్యాంకు సిబ్బంది స్టేట్‌మెంటు తీసి చూపారు. మూడు ఖాతాలకు నగదు వెళ్లినట్లు చూసి వెంకటేశ్వరరెడ్డి ఖంగుతిన్నాడు. కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని తెలిపాడు. కుటుంబ సభ్యుల సాయంతో జరుగుమల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు వివరాలను ఐటి కోర్‌కు బదిలీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

పలు దఫాలుగా నగదు బదిలీ ఇలా..

నగదు బ్యాంకు ఖాతా నుంచి మొదటిసారి 7వ తేదీన రూ.5,000 నగదు, 8వ తేదీన రెండుసార్లు రూ.50,000, 9, 10 తేదీల్లో రూ.20,000 చొప్పున పలు దఫాలుగా నగదు మొత్తం మూడు ఖాతాలకు యూపిఐల ద్వారా జమ అయినట్లు బాధితులు తెలిపారు. సిమ్ సిగ్నల్ ఆపి ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలిపారు.

పోలీసుల అలసత్వం

అలాంటి సైబరు నేరాలు చోటు చేసుకున్న తరుణంలో పత్రికలకు తగు సమాచారం ఇచ్చి, ప్రజలలో అవగాహన కల్పించేలా పోలీసు శాఖ ముఖ్య భూమిక పోషించాలి కానీ, సంఘటన జరిగి బాధితులు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా, కనీసం ఈ విషయం పత్రికలకు కూడా తెలుపకపోవడం పోలీసుల నిర్లక్ష్యం ఎంతలా ఉందో అర్థమవుతోంది. ఈ కేసు వివరాలపై జరుగుమల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లును ప్రజాశక్తి వివరణ కోరటానికి ప్రయత్నించగా ఫోనుకు అందుబాటులో లేరు.

భూమి పూజ చేస్తున్న పేరయ్య

గ్రావెల్ రోడ్డుకు భూమి పూజ

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్: లింకు రోడ్ల నిర్మాణంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, లింకు రోడ్ల ద్వారా రైతులు తమ పండించిన పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా గమ్యానికి చేర్చుకునేందుకు వీలుగా ఉంటుందని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య అన్నారు. మంగళవారం ముక్తేశ్వరం పంచాయతీ పరిధిలోని బుసవారిపాలెం గ్రామం నుంచి మక్కెనవారిపాలెం గ్రామం వరకు 1.5 కిలోమీటర్లు నూతనంగా ఏర్పాటు చేయనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి పేరయ్య భూమి పూజ చేశారు. ఎంజిఎన్‌ఆర్‌ఎస్ నిధులు ద్వారా 8 లక్షల రూపాయలతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మసిముక్కల లక్ష్మి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి భాజీబి, మాజీ సర్పంచి శంకర్‌రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

శ్రమదానంలో పాల్గొన్న విద్యార్థులు

కళాశాల విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి-వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల జాతీయ సేవ విభాగం వారి వారోత్సవాల సందర్భంగా మంగళవారం కళాశాల పరిసర ప్రాంతాలు, జబ్బార్ కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు తెలిపారు. ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరిచి ప్లాస్టిక్ వ్యర్థాలను సమీకరించి రీసైక్లింగుకు పంపించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామ ప్రజలకు స్వచ్ఛ భారత్ యొక్క ఆవశ్యకతను తెలిపారు. వివిధ రకాల వ్యర్థాలు ఎలా రీసైక్లింగ్ చేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా విభాగం ప్రోగ్రామ్ కన్వీనర్ డి జ్యోతి స్వరూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పవరు లిఫ్టింగులో బాలికలకు పతకాలు

ప్రజాశక్తి-జరుగుమల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియరు, జూనియరు పవరు లిఫ్టింగు పోటీలు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇండోరు స్టేడియంలో ఈ నెల 22, 23వ తేదీలలో జరిగాయి. ఈ పోటీలకు ప్రకాశం జిల్లా నుంచి 25 మంది బాలికలు పోటీలలో పాల్గొన్నారు. వారిలో మండలంలోని కె బిట్రగుంట కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం నుంచి 19 మంది బాలికలు పాల్గొన్నారు. వీరు ఒక బంగారు పథకం, 4 కాంస్య పతకాలు 5 రజిత పతకాలు సాధించారు. వీరు ఓవరాల్ టీమ్ చాంఫియన్‌షిప్ విన్నర్స్‌గా నిలిచారు. ఈ పోటీలకు వెళ్లేందుకు కొండపి నియోజకవర్గ వైసీపి ఇన్‌చార్జి వరికూటి అశోకబాబు ఆర్థిక సాయం అందించారని పాఠశాల ప్రిన్సిపల్ స్రవంతి తెలిపారు. క్రీడా దుస్తులను కె బిట్రగుంట గ్రామానికి చెందిన కుండా చెంచిరెడ్డి, బల్లాల అనిల్ కుమార్‌రెడ్డి క్రీడా దుస్తులను బహూకరించారని తెలిపారు. పవరు లిఫ్టింగు అసోసియేషను ప్రకాశం జిల్లా సెక్రటరీ భక్తధృవుడు, పాఠశాల ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

పతకాలు సాధించిన బాలికలు

నిరుపేదకు 'అఖండ' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల డ్రైవర్స్ కాలనీ చెందిన మేకతోటి ప్రభాకర్ అనే నిరుపేదకు మంగళవారం అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, కళ్ళం హరినాథ్‌రెడ్డి, చేజర్ల సతీష్, వంగపాటి శివ, పొట్నూరి బాలకృష్ణ, చాపల సుబ్రహ్మణ్యం, బజారు సుబ్బారావు, కందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న అఖండ ఫౌండేషన్ నాయకులు

అక్రమంగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

అప్పికట్ల పరిసర గ్రామాల పంచాయతీల పరిధిలోని పొలాల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ప్రొక్లైన్‌తో తవ్వుతూ ట్రాక్టర్ల ద్వారా పక్క మండలానికి తరలిస్తున్నారని భర్తీపూడి సర్పంచ్ ఆచంట అమరేష్ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. అనంతరం బాపట్ల తహశీల్దారు చిన్నం సుధారాణి, రూరల్ ఎస్ఐ వెంకట ప్రసాద్‌లకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు మట్టి త్రవ్వుతున్న వెలిచర్ల గ్రామంలోని పొలాలకు అప్పికట్ల విఆర్‌వో పాపారావు పోలీసు సిబ్బందితో కలసి వెళ్లారు. ఇది గమనించిన సదరు వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారని అధికారులు తెలిపారు. అక్కడ ఉన్న ప్రొక్లైన్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా మంగళ వారం అప్పికట్ల పంచాయతీ పరిధిలోని పొలాల్లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్నట్లు సమాచారంతో ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు ఆపించామని విఆర్‌వో పాపారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో సిబ్బంది పాల్గొన్నారు. వెలిచర్ల గ్రామంలో ఈ నెల 16 నుంచి తవ్వి తరలించిన విషయంలో చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.

అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన

ప్రజాశక్తి-బాపట్ల: తెలంగాణలో అధికారంలోకి రాగానే ముస్లింలకు రిజర్వేషన్ రద్దు చేస్తామని బిజెపి నాయకులు అమిత్‌షా వ్యాఖ్యలకు బాపట్ల జిల్లా మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. మంగళవారం అమిత్ షా ముస్లింల పట్ల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పాత బస్టాండ్ సెంటర్లో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంటా అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇన్‌ఛార్జి జెడి శీలం సూచనల మేరకు బాపట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హిందువులను, ముస్లింలను విభజించటమే ఎజెండాగా పెట్టుకొని మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలని ప్రయత్నం చేస్తోందన్నారు. బిజెపి మతతత్వ ధోరణిని నిరసిస్తూ రాహుల్ గాంధీ జూడో యాత్రను చేపట్టి దేశవ్యాప్తంగా ఎంతో ప్రజాధరణ పొందారన్నారు. బిజెపి ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తుతూ రాష్ట్ర ప్రయోజ నాలను తాకట్టు పెడుతున్న టిడిపి, వైసిపి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలన్నారు. కార్యక్రమంలో ఖలీల్‌ఖాన్, అబ్దుల్ అజీజ్, దేవరాజ్, శంకర్‌రెడ్డి, కట్ట లాజర్, శీలం సాగర్, రషీద్, బాషా, రఫీ, నాగూర్, నళిని, రేణుక పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

చలివేంద్రాన్ని ప్రారంభించిన వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

వేసవి తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాటసారుల దాహాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎంజిసి క్లాత్ మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రజల అవసరాన్ని గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడాల రాములు, శీలం రాఘవయ్య (బుజ్జి), శీలం వేణుగోపాల్, పొత్తూరి సుబ్బయ్య, చీమకుర్తి బాలకృష్ణ, బాంబే సురేష్, మల్లెల లలితరాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు పూర్తయ్యేలా చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

టిడ్కో గృహాలు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా ఆదేశించారు. టిడ్కో గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆయన తన ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పేద ప్రజల కోసం నిర్మించతలపెట్టిన టిడ్కో గృహాలను విధించిన గడువులోగా పూర్తిచేయాలని కలెక్టరు కోరారు. బాపట్ల జిల్లా పరిధిలోని అద్దంకి పట్టణంలో 960 గృహాలు నిర్మిస్తుండగా, రేపల్లె పట్టణంలో 1,344 గృహ నిర్మాణాలు వివిధ స్థాయిలో నిలిచిపోయాయని టిడ్కో అధికారులు కలెక్టరుకు వివరించారు. రేపల్లె పట్టణంలో ఎస్‌పిసిఎల్ కంపెనీ నిర్మిస్తుండగా రూ.120 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉండడంపై కలెక్టరు ఆరా తీశారు. అద్దంకి పట్టణంలో ఎల్అండ్‌టి కంపెనీ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని, ఆ సంస్థకు రూ.100 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం సంబంధిత ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసినప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. తదుపరి సమావేశానికి ఏజెన్సీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. టిడ్కో గృహాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. అద్దంకి పట్టణం మూర్జువారిపాలెంలో 1.5 ఎకరా భూమి కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అలాగే గుంజువారిపాలెంలో మరో 3 ఎకరాల భూమి సేకరించాలని కలెక్టరు చెప్పారు. భూసేకరణ కోసం అవసరమైన రూ.45 లక్షల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. పట్టణ ప్రాంతాలలోని జగనన్న కాలనీలలో చేపట్టిన గృహనిర్మాణాలు 3 నెలలలోగా పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకుంటూ పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో టిడ్కో కార్యనిర్వాహక ఇంజనీరు జి.ప్రసాదరావు, ఎల్‌డిఎం కృష్ణానాయక్, మెప్మా పీడీ పివి నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల నిర్మాణ పనులపై అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్

ఉద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-బాపట్ల: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉద్యోగులు కార్మికులను మోసం చేసిందని బాపట్ల జిల్లా సిఐటియు కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మజుందార్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు సిఐటియు మద్దతు తెలుపుతుందన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుని పర్మినెంట్ చేసేవరకు ఉద్యమించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోరాటం చేస్తున్న ఉద్యోగులపై బెదిరింపులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులును పర్మినెంట్ చేయడంతో పాటు, సీపీఎస్ రద్దు చేసి, ప్రభుత్వ ఉద్యోగులుకు న్యాయమైన పీఆర్సీ,డిఏ ఇతర బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న పోరాటాలకు సీఐటీయూ మద్దతు నిస్తుందన్నారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చేవరకు ప్రభుత్వ మెడలు వంచే విధంగా రాష్ట్రంలో ఐక్య పోరాటాలతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు మద్దతుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్, జిల్లా నాయకులు వసంతరావు, ప్రతాప్, ఆదాము, దాసు, శామ్యేలు, వెంకట్రావు పాల్గొన్నారు.

సిపిఎం, సిపిఐ ప్రచారభేరిలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

రాష్ట్రానికి కేంద్రం ద్రోహం చేస్తోంది: సిపిఎం

ప్రజాశక్తి-వేటపాలెం

రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య విమర్శించారు. మంగళవారం వేటపాలెంలో సిపిఎం, సిపిఐ కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలకు నిరసిస్తూ ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా, పోలవరానికి నిధులు, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్ అంశాలపై బిజెపి చర్యలను ఎండగట్టారు. విభజన చట్టంలో పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఆయువుపట్టు లాంటి విశాఖ ఉక్కును కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తోందన్నారు. బిజెపి చేస్తున్న ద్రోహాన్ని ప్రశ్నించకుండా మన రాష్ట్ర ప్రభుత్వం దాసోహమైందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకోవాని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసులతో ఉద్యమాల అణిచివేతలకు పాల్పడుతున్నాయన్నారు. ప్రజలందరూ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల సిపిఎం కార్యదర్శి నలతోటి బాబురావు, సిపిఐ నాయకులు తన్నీరు శింగరకొండ, మేడా వెంకటరావు, బత్తుల శ్యామేలు, ఎ బాబురావు, హేతువాద సంఘం నాయకులు పల్లపోలు నాగమనోహర లోహియా, కృష్ణారెడ్డి, వలేటి రాజశేఖర్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల భవనాన్ని వేగంగా నిర్మించాలి

జిల్లా కలెక్టరు రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యకళాశాల భవనాన్ని వేగంగా నిర్మించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా చెప్పారు. బాపట్లలోని జమ్ములపాలెం సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాల భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య కళాశాల ప్లాన్, స్థలం, నిర్మాణ పనులను పరిశీలించిన తదుపరి నిర్మాణాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల కోసం నిర్మిస్తున్న వైద్య కళాశాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టరు కోరారు. బాపట్ల జిల్లా ప్రజల కోసం వైద్య కళాశాలను రూ.505 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హైదరాబాదు సంస్థకు భవన నిర్మాణ పనుల బాధ్యతను అప్పగించిందన్నారు. 60 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనం రూపుదిద్దుకుంటుందన్నారు. 330 పడకలతో వైద్య కళాశాల నిర్మాణం జరుగుతుండగా 2024 సంవత్సరంలో వైద్య సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. 2025 సంవత్సరానికి వైద్య కళాశాల ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 30 నెలలలోనే వైద్య కళాశాల భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. వైద్యశాలతోపాటు వైద్య విద్యార్థుల తరగతి గదులు, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు, భోజనశాల, వైద్య విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు సైతం వసతిగృహాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. భవన నిర్మాణాల పునాది, భూమి చదునుచేయడానికి అధికవ్యయం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఇంజనీర్లు కలెక్టరుకు వివరించారు. అలాగే భవన నిర్మాణ సామగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని కలెక్టరుకు చెప్పారు. వైద్య కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన సామగ్రి త్వరగా వచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంబంధిత శాఖల అధికారులతోనూ ఆయన మాట్లాడారు. భవన నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు వేగంగా చేపట్టాలని సంబంధితశాఖ అధికారులు, ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎస్ విజయమ్మ, ఏపిఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజనీరు బి శ్రీధర్ ప్రసాద్, ఆర్‌డిఓ జె రవీందర్, తహశీల్దార్ సుధారాణి, డిప్యూటీ ఇఇ భాగ్యలక్ష్మి, సతీష్, సంస్థ ప్రాజెక్టు మేనేజరు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

బాపట్లలోని మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, బెజవాడ శ్రీనివాసరావు సౌజన్యంతో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు సింగరకొండ రోడ్డులోని చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో బాల బాలికలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, సభ్యులు డాక్టర్ యు దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, షేక్ మొహమ్మద్ రఫీ, అద్దంకి లెవీ ప్రసాద్, చప్పిడి వీరయ్య, జాగర్లమూడి శివకుమారి, చందలూరి కృష్ణ, దాత బెజవాడ శ్రీనివాసరావు, మురసా సుబ్బారావు, సందిరెడ్డి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బధిరుల పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం ఎంతో పవిత్రమైన కార్యక్రమం అని, ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం చేసిన బెజవాడ శ్రీనివాసరావును రోటరీ సంస్థ వారు, స్కూల్ ప్రిన్సిపాల్ పూనూరి ఆరోగ్యం, సిబ్బంది సురేంద్ర, రమేష్ ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు.

అన్న క్యాంటీన్లో భోజనం వడ్డిస్తున్న నాయకులు

దాతల సహకారంతో భోజనం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 177వ రోజుకు చేరింది. మంగళవారం బాపట్ల మండలం నందిరాజుతోటకు చెందిన తాతా జయప్రకాష్ నారాయణ, ధనలక్ష్మి సహకారంతో అన్న క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు సహకరిస్తున్న దాతలను నరేంద్రవర్మ అభినందించారు. కార్యక్రమంలో దాతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కలెక్టర్ పి రంజిత్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేస్తున్న చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్
ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వేటపాలెం మండలం కటారివారిపాలెంలో ఈ నెల 27 నుంచి 29 వరకు జరుగనున్న అమ్మవారి తిరునాళ్లకు సంబంధించిన ఆహ్వాన పత్రికను జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్‌కు మంగళవారం గ్రామపెద్దలతో కలసి అందజేసిన చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్. ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద కాపు కటారి వెంకటేశ్వర్లు, చిన్న కాపు కటారి తిరుపతయ్య, మూడో కాపు కొండూరి బాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

- ప్రజాశక్తి-వేటపాలెం

ప్రచారభేరిలో పాల్గొన్న వామపక్షాల నేతలు

బహిరంగ సభను జయప్రదం చేయండి

వామపక్ష నేతల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ప్రజా వ్యతిరేక, నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడు దాం' అనే నినాదంతో ఈనెల 27న ఒంగోలులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలో సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమం కొత్త కూరగాయల మార్కెట్, సాగర్ సెంటర్, బైపాస్ సెంటర్, సాయిబాబా గుడి మంగమూరు రోడ్డు, శ్రీనివాస్ మహల్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్, నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు జి.రమేష్, పివిఆర్.చౌదరి మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు రక్షణ, విభజన హామీల అమలు కోసం ప్రజలందరూ బిజెపి విధానాలపై పోరాటం చేయాలన్నారు. బిజెపికి అనుకూలంగా రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీల విధానాల్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 27న సాయంత్రం ఐదు గంటలకు అద్దంకి బస్టాండ్ లో బహిరంగ సభ జరుగుతుందని, ప్రజలు బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు శ్రీరామశ్రీనివాసులు, అత్తంటి శ్రీనివాసులు, టి.మహేష్, మారెళ్ళ సుబ్బారావు, టిబివిస్ రాజు, సిపిఐ నగర నాయకులు ఎస్ డి సర్దార్, పి. ప్రకాష్‌రావు, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

రాజకీయ కారణంతోనే ఇళ్లకు రెడ్‌మార్క్

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-చీమకుర్తి

రాజకీయ కారణంతోనే గిరిజనుల ఇళ్ల తొలగింపు కోసం ఇళ్లకు రెడ్‌మార్క్ వేశారని పలువురు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏకలవ్యనగర్‌లోని ఏకలవ్యభవనంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి బిసి సంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక ప్రజలు తమ సమస్యలు తొలగించాలని అడిగినందుకే కక్షపూరితంగా వైస్ ఛైర్మన్, కమిషనర్ వ్యవహరిస్తున్నారన్నారు. గిరిజనులకు నోటీసులు ఇచ్చి, వారి ఇళ్లను తొలగిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. పట్టణంలో పలు వాగులపై పేదలు ఇళ్లు కట్టుకొని నివసిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజనులకు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి బాపట్ల పార్లమెంట్ గిరిజన విభాగం మాజీ అధ్యక్షులు పేరం శ్రీను, అణగారిన కులాల ఐక్యవేదిక అధ్యక్షులు ధూపాటి సత్యం, కెవిపిఎస్ మండల కార్యదర్శి తొట్టెంపూడి రామారావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు, పద్మ శాలీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సి హెచ్.అశోక్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు కడవా రామకృష్ణ, ఇస్రర్ల శంకర్, రాంబాబు, కొండలు, బాలరాజు, యలమంద, పిన్నిక శ్రీను, నాగేశ్వరరావు, నాగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రానీయొద్దు: ఎంపిపి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వేసవిలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. ఆయన అధ్యక్షతన మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు భవనంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సమస్య ఉత్పన్నమైన చోట నీటి లభ్యత ఉంటే బోర్లు వేయించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి విజయభాస్కర్, ఎంపిడివో ఎం రంగసుబ్బ

మాట్లాడుతున్న ఎంపిపి కిరణ్‌గౌడ్

రాయుడు, వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం వెంకిరెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, ఏకుల జయమ్మ, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్ విజయభాస్కర్, ఎంపిటిసి దేశావత్ మంగిబాయితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- విఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.పెద్దన్న - ఉత్సాహంగా జిల్లా మహాసభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న విఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.పెద్దన్న

నామినీలను విఆర్ఏలుగా నియమిస్తామని పాదయాత్ర సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన అమలు చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.పెద్దన్న డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రకాశం జిల్లా 8వ మహాసభలు మంగళవారం జరిగాయి. ఈ మహాసభలకు కె.బ్రహ్మయ్య, పి.యాకోబు, ఎం.అంకయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పెద్దన్న మాట్లాడుతూ కారుణ్య నియామకాలు చేపడతానని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని, వేతనాలు పెంచుతానని సిఎం హామీ ఇచ్చారన్నారు. నేటికీ ఈ హామీ అమలు కాని పరిస్థితి ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున ఉద్యమించాలని, పోరాటాలు చేయాలని విఆర్ఏ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా మే రెండో తేదీ నుంచి పోరాట కార్యక్రమాన్ని ప్రకటించామన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని విఆర్ఏలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. భూముల రీ సర్వే సందర్భంగా విఆర్ఏలు ప్రతి చిన్న పని, రాళ్ల మోసే పని కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. భూముల సర్వే అయిపోయిన తర్వాత వాళ్లకి ఇవ్వాల్సిన టిఏ, డిఏ ఇవ్వని పరిస్థితి కనపడుతోందని, ప్రతి మండలంలో ఒకరు లేదా ఇద్దరు విఆర్ఏలు నైట్ డ్యూటీలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి సభలు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో విఆర్ఏలను. హెల్పర్స్ గా ఉపయోగ పెట్టుకొని వాళ్లకి ఇవ్వాల్సిన సౌకర్యాలు గానీ కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ప్రకాశం జిల్లాలో 500 మంది విఆర్ఏలు నామినీలుగా ఉన్నారని, నామినీలుగా ఉన్న విఆర్ఎలందరినీ విఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. విఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయడానికి ఎనిమిదవ మహాసభలో పోరాట కార్యక్రమాన్ని తీసుకున్నారు. మహాసభలో విఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వివేకానంద, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివికొండారెడ్డి ప్రసంగించారు. అనంతరం 35 మందితో కమిటీ ఏర్పడింది.

అక్రమ కట్టడాల తొలగింపు

ప్రజాశక్తి-దరిశి

స్థానిక కురిచేడు రోడ్‌లో దరిశి రెవిన్యూలోని 261/13 సర్వే నెంబరులో గల ప్రభుత్వ భూమిని టిడిపి ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు, పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించారు. అప్పటి రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు ఇళ్లస్థలాల పట్టాలు అందజేశారు. నిబంధనల ప్రకారం అందులో 10 శాతం ఖాళీ స్థలం సుమారు 20 సెంట్లు వదిలారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆ స్థలంలో కొందరు అక్రమంగా షెడ్లు వేశారు. దీంతో తహశీల్దారు శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనరు వై.మహేష్‌లు దగ్గరుండి మంగళవారం అక్రమ కట్టడాలను ప్రొక్లయిన్‌తో తొలగించారు.

అక్రమ కట్టడాలను కూల్చేస్తున్న దృశ్యం

రమేష్ హాస్పిటల్స్‌లో

విజయవంతంగా 'మైట్రా క్లిప్' చికిత్స

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో 'మైట్రా క్లిప్' చికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. హాస్పిటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు వివరాలు వెల్లడించారు. 78 సంవత్సరాల వయస్సు కలిగిన రోగి ఆయాసం, నిస్సత్తువ వంటి లక్షణాలతో మంచానికే పరిమితమైన స్థితిలో కుటుంబసభ్యులు రమేష్ హాస్పిటల్స్‌కి తీసుకొచ్చారు. గతంలో క్యాన్సర్ చికిత్స మరియు గుండె రక్తనాళాలకు స్టెంట్ యాంజియోప్లాస్టీ నిర్వహించిన వైద్య చరిత్ర కలిగిన ఆ రోగికి గుండె వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె కవాటమైన మైట్రల్ వాల్వ్ లీక్ అవుతున్నట్లుగా నిర్ధారణ అయింది. రోగి యొక్క వయసు, అనారోగ్య సమస్యలు మరియు గతంలో జరిగిన వైద్య చికిత్సలు, వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సకు సహకరించనందున ఇన్వేజివ్ పద్ధతిలో నిర్వహించే "మైట్రా క్లిప్" చికిత్స ఉపకరిస్తుందని రమేష్ హాస్పిటల్స్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగశ్రీ హరిత రోగి కుటుంబ సభ్యులకు సూచించారు.

సాధారణంగా మైట్రల్ వాల్వ్ లీక్ గుండెపోటు వల్ల గానీ, కవాట నిర్మాణంలో

మాట్లాడుతున్న రమేష్ హాస్పిటల్స్ వైద్యులు

తలెత్తే లోపాల వల్ల గానీ సంభవిస్తూ ఉంటుంది. ఇటువంటి రోగులలో ఓపెన్ హార్ట్ ద్వారా వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్స గానీ, మందులతో గానీ 99 శాతం సత్ఫలితాలను ఇవ్వవు. ఈ వ్యాధితో జీవన కాలవ్యవధి కూడా రెండు నుంచి మూడు సంవత్సరాలు మాత్రమే వుంటుంది. గతంలో ఇటువంటి లక్షణాలున్న రోగులకు ఎటువంటి ప్రత్యామ్నాయ చికిత్స వైద్య విధానాలు అందుబాటులో ఉండేవి కావు. ఈ మధ్యకాలంలో వచ్చిన నూతన అత్యాధునిక వైద్య విధానమైన ఎటువంటి కోత, గాటు లేకుండా యాంజియోగ్రామ్ పద్ధతిలో ఇన్వేజివ్ విధానంలో నిర్వహించే "మైట్రా క్లిప్" వైద్య చికిత్స మైట్రల్ వాల్వ్ లీక్ రోగులకు సాంత్వన కలిగిస్తుందని డాక్టర్ నాగశ్రీ హరిత తెలియజేశారు.

ఈ రోగికి ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా విజయవంతంగా సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దగ్గుబాటి రమేష్ ఆధ్వర్యంలో వైద్య చికిత్స అందించారు. అమెరికా మరియు యూరోప్ యస్ వంటి దేశాలలో గత రెండు సంవత్సరాలుగా ఈ వైద్య చికిత్సను చేస్తున్నారని భారతదేశంలో కూడా అతికొద్ది సెంటర్లలో మాత్రమే ఈ వైద్య చికిత్స అందుబాటులో ఉంది. ఈ రోగికి వాల్వ్ లీకేజీ గణనీయంగా తగ్గి ఈ రోజు డిశ్చార్జ్‌కు సిద్ధంగా వున్నారు. ఈ చికిత్సలో కార్డియాక్ ఎనస్తటిస్ట్ డాక్టర్ బికాస్ సాహు, సీనియర్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ జయరామ్ పాయ్ పాల్గొన్నారు.

అధునాతన వైద్య విధానాలను అందిపుచ్చుకోవడంలో రమేష్ హాస్పిటల్స్ ఎప్పుడు ముందంజలోనే వుంటుందని గతంలో అయోటిక్ వాల్వ్‌ను ఇన్వేజివ్ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా నిర్వహించామని, కెరోటిడ్ రక్త నాళాల ద్వారా వాల్వ్ మార్పిడి కూడా మొదటిసారిగా నిర్వహించామని రమేష్ హాస్పిటల్స్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ నాగశ్రీ హరిత వైద్యబందాన్ని అభినందించారు.

కూలీలతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

కూలీలకు మెడికల్ కిట్లు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-పిసిపల్లి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్నటువంటి కూలీలకు మెడికల్ కిట్లు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బుడ్డారెడ్డిపల్లి, పాతపాడు, ఎన్‌టిఆర్ నగర్, కొత్తపాలెం గ్రామాలలోని ఉపాధి కూలీల పని ప్రదేశంలోకి వెళ్లి ఉపాధి పథకంలో ప్రభుత్వాలు చేపట్టిన మార్పులను వివరించారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలతో పాటు మేట్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని మండలంలోని పడమటి పోతవరంలోని విద్యార్థులకు కనిగిరికి చెందిన ప్రముఖ వైద్యశాల శ్రీనివాస నర్సింగ్‌హోం అధినేత డాక్టర్ నాగసత్యావతి అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

దోమల వ్యాప్తిని అరికట్టాలి..

ప్రజాశక్తి-టంగుటూరు

మన ఇంటి పరిసర ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టి.. మలేరియాను పూర్తిగా రూపుమాపాలని ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలాజీ అశోక్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా టంగుటూరు పుర వీధులలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్ సీ సిహెచ్ఓ డిఎన్ వెంకటేశులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చైతన్యకష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో డాక్టర్ ఉజ్వల, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ధీరజ్, సోమేశ్వర రావు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, రాఘవేంద్రరావు, ఆదిలక్ష్మి, సులోచన, శోభ, మహేంద్ర పాల్గొన్నారు.

పొదిలి: మలేరియాను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరం కషి చేయాల్సిన బాధ్యత ఉందని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ చక్రవర్తి అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో కలిసి పొదిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ టి. సుష్మ, డాక్టర్ ఎం. సుగుణ కుమార్ పాల్గొన్నారు.

నేడు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

ప్రజాశక్తి-పొన్నలూరు

టంగుటూరు మండలంలోని ఐఓసి సమీపంలోని దామచర్ల కంపెనీ వద్ద బుధవారం ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పొన్నలూరు మండల టిడిపి అధ్యక్షులు, కొండపి మాజీ ఎఎంసి ఛైర్మన్ అనుమోలు సాంబశివరావు మంగళవారం తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మరియు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య సూచనల మేరకు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గిరిజన గూడేల్లో వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చిల్డ్రన్ బిలివ్ వారి సార్డ్స్ సంస్థ సహాయ సహకారాలతో పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని అల్లిపాలెం, గాంధీ నగర్, శాంతి నగర్, దద్దనాల గిరిజన గూడేల్లో మంగళవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాషా, మాధవి, జ్యోతి, రాణి, రవణమ్మ, నాగలక్ష్మి, శ్రీనివాసులు, కృష్ణ పాల్గొన్నారు.

పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని, పార్టీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయాలని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కోరారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్‌లో ఆయన మాట్లాడారు. బూత్‌స్థాయిలో పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌టిఎస్ ట్రైనర్ అరుణరెడ్డి, మన టిడిపి ట్రైనర్ నక్కా శ్రీనివాస్, ఎస్‌వి రామయ్య, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, ఐటిడిపి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



దూబగుంటలో నిరసన తెలుపుతున్న ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

పామూరు: దూబగుంట్లలో ట్రిపుల్ ఐటిని సాధించేవరకు టిడిపి ప్రభుత్వం పోరాడుతుందని మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం దూబగుంట్లలో అప్పటి సిఎం చంద్రబాబునాయుడు భూమి పూజ చేసి స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట పువ్వాడ వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, కోటిరెడ్డి, మౌలాలి, సుబ్బారావు, మోషే, రఫీ, రమణయ్య, వీరబాబు, రమాదేవి, నాయకులు ఉన్నారు.

కొండపి వైసీపీలో అయోమయం..

బాలినేని హాజరైనా అశోక్‌బాబుకు అందని సమాచారం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని కారుమంచి గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైసీపీ నాయకుడు సూరం రమణారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం అంతా వైసీపీ శ్రేణులను అయోమయానికి గురిచేసింది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలంలోని కారుమంచి గ్రామానికి హాజరైనప్పటికీ ఇక్కడ ఉండే నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబుకు కనీసం సమాచారం లేదు. నియోజకవర్గంలోని ఒక గ్రామంలో పార్టీ కార్యక్రమం జరిగేటప్పుడు పార్టీ ఇన్చార్జిని ఆహ్వానించాల్సి ఉంది. కారుమంచి గ్రామ వైసిపి నాయకుడు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గ్రామానికి చెందిన కన్‌స్ట్రక్షన్స్ అధినేతలు ఇరువురు నిర్వాహకులుగా వ్యవహరించారు. వీరు స్థానికంగా ఉండే వైసీపీ ఇన్చార్జిని పక్కనపెట్టి మాజీ ఇన్‌ఛార్జి వెంకయ్య అనుచరులను మాత్రమే కార్యక్రమానికి ఆహ్వానించడం గమనార్హం. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించగా ఆయన కొండపి నియోజకవర్గానికి వస్తూ కూడా అదే పార్టీకి చెందిన వరికూటి అశోక్‌బాబుకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని స్థానిక నాయకులతో కనీసం చర్చించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గ్రామ నాయకులు కొందరు పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్యను ఏకంగా కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ అంటూ ఫ్లెక్సీలు వేయడం కారుమంచి గ్రామంలో తీవ్ర దుమారం రేపింది.

ఇన్‌ఛార్జిగా ఫ్లెక్సీలో వెంకయ్య పేరు

మాకు ధైర్యం లేదయ్యా..

ప్రజాశక్తి-శింగరాయకొండ

'మాకు ధైర్యం లేదయ్యా.. మేము కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నాం.. మంగళవారం కొండపి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు రావటంతో మీ ముందుకి వచ్చాము.. మాకు న్యాయం చేయండి' అని ఊళ్ల పాలెం చలివేంద్రం దిబ్బ గిరిజనులు మంగళవారం శింగరాయకొండ పోలీసుల ఎదుట వాపోయారు. కాలనీ పక్కనే ఉన్న పొలం యాజమాన్యాలు తమ కాలనీ పక్కనే ఉన్న ఇళ్ల వద్దకు వచ్చి మట్టిని తీయడం వల్ల తమ గృహాలు పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎన్నిసార్లు పొలం యజమానులకు చెప్పినా యానాదులమనే చులకనతో ఇబ్బందులకి గురి చేస్తున్నారని, పోలీస్ స్టేషన్ దాకా రావడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించడంతో కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు వాళ్లకి ఆటోల్ని పెట్టి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్దకు తీసుకువచ్చారు. సీఐ దాచేపల్లి రంగనాథ్‌కు, ఎస్సై ఫిరోజా ఫాతిమాకు గిరిజనులు పడుతున్న సమస్యను వివరించారు. పోలీసులు మాట్లాడుతూ తప్పకుండా న్యాయం చేస్తామని వివరించారు.

- అశోక్‌బాబు రావటంతో వచ్చాము..

- న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్న గిరిజనులు

సిఐతో మాట్లాడుతున్న గిరిజనులు

గిరిజనులకి అండగా ఉంటాం

గిరిజన కుటుంబాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కొండేపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం గ్రామపంచాయతీలోని గిరిజనులకు పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో గిరిజనులకు మరుగుదొడ్లు కట్టకుండా మోసం చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. ఈ మరుగుదొడ్ల విషయంపై త్వరలో నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ఇంటిని ముట్టడించేందుకు సిద్ధమవుతున్నామని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాళహస్తి వెంకారెడ్డి , ఎంపీటీసీ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి ఆర్ సైదులు, వైసిపి నాయకులు పాకనాటి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నేడు బింగినపల్లిలో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని బింగినపల్లి గ్రామంలో బుధవారం నుంచి గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం జరిగే కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై.. విజయవంతం చేయాలని కోరారు.

గిరిజన నైపుణ్య శిక్షణ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రెండు సంవత్సరాల క్రితమే యర్రగొండపాలెంలోని గిరిజన నైపుణ్య శిక్షణ కేంద్రంలో పని చేస్తున్న సిబ్బందిని తీసివేశారు. సిబ్బంది లేకుండా శిక్షణ కేంద్రం ఎలా నడిపిస్తారు అని టిడిపి గిరిజన నాయకులు ప్రశ్నించారు. మంగళవారం టిడిపి గిరిజన నాయకులు యర్రగొండపాలెంలోని గిరిజన నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సంధర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి ఎంత మందికి శిక్షణ ఇచ్చారో తెలపాలన్నారు. కరెంటు, నీరు, కంప్యూటర్లు లేకుండా శిక్షణ ఎలా ఇస్తారన్నారు. మూడు కోట్ల రూపాయలతో తెలుగుదేశం పార్టీ హయంలో నిర్మించిన గిరిజన శిక్షణ కేంద్రాన్ని నిర్వీర్యం చేయటం అనేది గిరిజనులను అణగదొక్కటమేనన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు మంత్రూ నాయక్, చెవుల అంజయ్య, సేవ్యా నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యోధులకు ఘననివాళి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తుమ్మలబైలు చెంచు గూడెంలో గల చెంచు స్వాతంత్ర సమరయోధులైన కుడుముల బయన్న, హనుమంతప్ప వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి మంగళవారం పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ సమరయోధులు చేసిన త్యాగాలను అందరూ స్మరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో చెంచు గిరిజన పెద్దలు కుడుములు మూగన్న, భూమిని మంతన్న, గిరిజన నాయకుడు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని తుమ్మలబైలు చెంచు గూడెంలో ఇటీవల కాలిపోయిన మూడు గుడిసెల బాధిత కుటుంబాలను మంగళవారం ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి పరామర్శించారు. వారికి తక్షణ సహాయం కింద నిత్యావసర సరుకులు కొనుగోలుకు రూ.2 వేల చొప్పున మూడు కుటుంబాల వారికి కలిపి రూ.6 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు తిరిగి అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ వేణుగోపాల్‌ను ఆదేశించారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-మర్రిపూడి

మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ షేక్ ఖాశింపీరా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్నూరు ఎస్‌సి(జనరల్)-1, తంగెళ్ల బిసి (జనరల్)-1, ఒసి (జనరల్)-1, కెల్లంపల్లి బిసి (మహిళ)-1, ఒసి (మహిళ) -1, మర్రిపూడి ఎస్‌సి (జనరల్)-1, గుండ్లసముద్రం బిసి (జనరల్)-1 ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

పేదలకు పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక నెహ్రూబజార్‌లోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో 28వ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా 50 మంది పేదలకు పాదరక్షలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం వేళ మహిళలు బాబా మందిరంలో దీపాలు వెలిగించి దీపోత్సవం జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి గోపాలుని హరిహరరావు, కోశాధికారి పివిఎల్ఎన్‌వి నాగరాజు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

డిఎంఅండ్‌హెచ్‌ఒ విజయమ్మ పలుచోట్ల ర్యాలీలు

ప్రజాశక్తి-బాపట్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం.. దోమల బారిన పడకుండా ప్రజలను కాపాడదామని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాపట్లలో ర్యాలీ నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. మలేరియా నివారణ, దోమల నిర్మూలన, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై నినాదాలు చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అక్కడ మానవహారంగా ఏర్పడి మలేరియా నివారణ చర్యలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో టి వెంకటేశ్వర్లు, వ్యాధి నిరోధక టీకాల అధికారి రాజకుమార్, జిల్లా మలేరియా అధికారి ఇస్మాయిల్, హెల్త్ ఎడ్యుకేటర్ రాం బాబు, శరత్, సూపర్‌వైజర్లు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సుశీల స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంలోని గోరగాయపాలెం యుపిహెచ్‌సి ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర వైద్యా శాఖ తరపున ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు వైద్యాధికారులు, రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి సభ్యులతో ప్రపంచ మలేరియా వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ మంగళవారం జరిగింది. గోరగాయపాలెం యూపీహెచ్‌సి నుంచి ప్రారంభించి బంగ్లా రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మానవహారం నిర్వహించి, ప్రజలకు మలేరియా వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. డాక్టర్ జయచంద్ర రావు మాట్లాడుతూ గృహ పరిసరాలలో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని చెప్పారు. రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు దోమలు కుట్టకుండా జాగ్రత్తపడి, మలేరియా రాకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, సభ్యులు షేక్ మొహమ్మద్ రఫీ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, డాక్టర్ వలి తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మ

పురస్కరించుకుని మంగళవారం వెల్లటూరు, భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాలీలు నిర్వహించారు. వైద్యులు సిహెచ్ రామలక్ష్మి, డిఎల్ పద్మజ ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో ప్లకార్డులతో జరిగిన ర్యాలీ నుద్దేశించి మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న ఎంపిపి డివి లలితకుమారి మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం లోపించకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, గ్రామ సర్పంచ్‌లు చౌటూరి లక్ష్మీ, దారా రవికిరణ్మయి, సిబ్బంది మందా ప్రసాద్, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మలేరియా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని, పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మల్లికార్జునరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా, మంగళవారం పంగులూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి, బస్టాండ్ సెంటర్ వరకు మలేరియా అవగాహన ర్యాలీ జరిగింది. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ మలేరియా దోమకాటు ద్వారా వస్తుందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, పంగులూరు గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ రామారావు, పంచాయతీ కార్యదర్శి లాం సునీత, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గుంటుపల్లి హాస్పటల్ పరిధిలోని 22 సచివాలయాలలో ఆరోగ్య కార్యకర్తల రిలే కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటుపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమీజ్ అహ్మద్, డాక్టర్ భారతి కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల నివారణ చేపట్టడం నూరు శాతం సాధ్యమవుతుందని చెప్పారు. దోమలు పుట్టకుండా ఉండాలి అంటే నీటి తొట్టిలో ఎక్కువ రోజులు నీటి నిల్వలు, సైడు కాలువలో మురుగునీరు, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, వేస్ట్ పదార్థాలు ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా దోమలకు నివాసం లేకుండా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి హాస్పటల్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శేషగిరిరావు, సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, ప్రేమలీల, కోటేశ్వరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రేపల్లె: మలేరియాపై అవగాహన కలిగి ఉండాలని వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో వైద్యారోగ్య కార్యాలయం నుంచి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ దోమకాటుకు గురి కాకుండా వ్యక్తిగత జాగ్రత్త వహించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తీవ్రజ్వరం, వణుకు, చలితో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రికి వెళ్లి మలేరియా నిర్ధరణ పరీక్ష చేయించుకోవాలని కోరారు. దోమతెరలు, క్రిమిసంహారక మందులు వినియోగించి దోమల బెడద తగ్గించుకోవాలని సూచించారు. ర్యాలీలో దోమకాటు వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పి సూపర్‌వైజర్లకు యాప్‌ల గురించి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు, విశ్వేశ్వరం, వెల్లటూరు, రేపల్లె పీహెచ్‌సీ వైద్య అధికారులు పాల్గొన్నారు.

కాజా స్వామిని అదుపులోకి తీసుకొని తీసుకెళ్తున్న పోలీసులు

నాటకీయ పరిణామాల మధ్య

కాజాస్వామి దీక్ష విరమణ

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లి గ్రామంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలకు పాల్పడు తున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ, ఆ గ్రామానికి చెందిన యువకుడు గొట్టిపాటి కాజాస్వామి చేపట్టిన నిరాహార దీక్షను, పోలీసులు మంగళవారం భగ్నం చేశారు. కాజాస్వామిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, రేణింగవరం పోలీస్ స్టేషన్‌కు తరలించగా, అక్కడ కూడా తన నిరసన తెలియజేస్తుండగా, నాటకీయ పరిణామాల మధ్య అద్దంకి రూరల్ సీఐ రంగప్రవేశంతో కాజాస్వామి నిరాహార దీక్షకు తెరపడింది. సిఐ ఇచ్చిన హామీతో కాజా స్వామి దీక్ష విరమించుకుని ఇంటికి బయలు దేరాడు. నూజిల్లపల్లి గ్రామంలో సొసైటీ, డ్వాక్రా గ్రూపులు, పంచాయతీలో జరుగుతున్న అవినీతి అక్రమాల గురించి సోమవారం నాడు పంగులూరులో కాజాస్వామి నిరాహార దీక్ష చేపట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. రెండో రోజైన మంగళవారం ఉదయం 8 గంటలకల్లా రేణింగవరం పోలీసులు, కాజాస్వామి దీక్ష చేపట్టిన వేణుగోపాల స్వామి దేవాలయం పక్కనున్న ఆడిటోరియం దగ్గరకు చేరుకున్నారు. పోలీసు అధికారుల ఆదేశాల మేరకు, కాజాస్వామిని బలవంతంగా ఎత్తుకొని వచ్చి పోలీస్ కారు ఎక్కించారు. ఇందుకు కాజాస్వామి నిరాకరించినా, బలవంతంగా రేణింగవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా కాజాస్వామి ఏమీ తినకుండా తన నిరసనను కొనసాగించడంతో అద్దంకి రూరల్ ఇన్‌ఛార్జి సిఐ రోశయ్య వచ్చి, గ్రామంలోని సొసైటీ, పంచాయతీ, డ్వాక్రా గ్రూపుల్లో జరిగిన అవినీతి అక్రమాలను గురించి చర్యలు తీసుకొని దోషులను శిక్షిస్తామని, పది రోజులలో సమస్య పరిష్కరిస్తానని, కాజాస్వామికి హామీ ఇవ్వడంతో అందుకు సమ్మతించిన కాజాస్వామి తన దీక్షను విరమించుకొని నూజిల్లపల్లి చేరుకున్నారు. కాజాస్వామి దీక్ష చేపట్టిన రెండో రోజుకు పోలీసులు రంగ ప్రవేశం చేయటం, దీక్షను విరమింపచేయటం చర్చనీయాంశాలయ్యాయి.

నాయీ బ్రాహ్మణులకు జగన్ అండ: వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల: నాయీ బ్రాహ్మణులకు వైసిపి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని సిఎం జగన్ ఆ దిశగా నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం చీరాలలో డాక్టర్ హైమా సుబ్బారావు అధ్యక్షతన తాడేపల్లిలో జరిగేటువంటి నాయీ బ్రాహ్మణుల థాంక్యూ సీఎం కార్యక్రమాన్ని చీరాల గడియార స్తంభం సెంటర్‌లో చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ జండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు అనేక సంక్షేమ పథకాలను మరియు సమాజంలో మంచి గుర్తింపు ఇచ్చేందుకు ఎంతగానో ముఖ్యమంత్రి కృషి చేశారని, చీరాల నియోజకవర్గ నాయీ బ్రాహ్మణులకు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నాలుగు సంవత్సరాలలో నాయీ బ్రాహ్మణులకు అనేక పథకాలు, సమాజంలో రాజకీయంగా మంచి గుర్తింపు ఇస్తున్నటువంటి జగన్మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాచవరపు వెంకటేశ్వర్లు, వల్లూరి వెంకటస్వామి , మార్పూరపు వెంకట రామారావు, కృష్ణ, మల్లికార్జునరావు, చీరాల, వేటపాలెం మండలాల నుంచి నాయీ బ్రాహ్మణ నాయకులు, సంఘీయులు పాల్గొన్నారు.

దగ్ధమైన వరికుప్ప పరిశీలన

బాపట్ల-రూరల్ బాపట్ల

బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో పిడుగు పడి దగ్ధం అయిన వరికుప్పను మంగళవారం బాపట్ల తహసీల్దార్ సుధారాణి పరిశీలించారు. గ్రామానికి చెందిన నన్నం అనూరాధకు చెందిన 1.94 సెంట్ల వరికుప్ప ఆదివారం పిడుగు పాటుకు గురైంది. ఈ సందర్భంగా గ్రామస్తులు, అధికారులతో సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు వివరాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూండ్ల వీఆర్ఓ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి శారద, గ్రామ సర్పంచ్ నన్నం నరసింహారావు, ఎంపిటిసి చాంద్‌బాషా, వీఏఏ శివకృష్ణ, రత్తయ్య రైతులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు దగ్ధం అయిన వరికుప్పను పరిశీలిస్తున్న తహసీల్దార్

భట్టిప్రోలు పశువైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులోని పశువైద్యశాలను మంగళవారం బాపట్ల జిల్లా పశు వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి వైద్యులకు తగు సూచనలు అందించారు. పాడి రైతులు పశువుల పట్ల శ్రద్ధ వహించి వేసవిలో వడదెబ్బ గాని, ఇతర వ్యాధులు సంక్రమించకుండా చూసుకోవాలన్నారు. ఎదకు రాని పడ్డలకు వైద్యుల సూచనల మేరకు మందులు వాడుకుని ఎదకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా వైద్యశాల వెనుక భాగంలో ఉన్న చెరువుకు ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, ఆమేరకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఎంపిడిఒ చంద్రశేఖర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు ఉన్నారు.

కోలాహలంగా నూతలపాడు తిరునాళ్ల

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని నూతలపాడులో వేంచేసియున్న పోలేరమ్మ అమ్మవారి 53వ వార్షిక సిడి మహోత్సవం భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. సాయంత్రం సిడి మహోత్సవం భక్తులు, గ్రామస్తులు, ప్రజలు నడుమ సిడిమాను నిర్వహించారు. రైతులు పండించిన పంటలు సిడిమానుకు కట్టి సాంప్రదాయాన్ని చాటుకున్నారు. రైతులు పశువులను, ఎడ్లను, వాహనాలను గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, డిఎస్పీ ఎ శ్రీనివాసరావు దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దేవస్థాన కమిటీ అధ్యక్షులు వణుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వల్లభరెడ్డి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు విన్నకోట పెద్దన్న, ఆకుల బ్రహ్మయ్య, కంది అంజిరెడ్డి, చందనాల రమేష్‌నాయుడు, కుర్రి యోగానందరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరునాళ్లను పురస్కరించుకొని 4 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. నాటక ప్రదర్శనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మార్టూరు సిఐ ఫిరోజ్, పర్చూరు ఎస్ఐ చెంచు ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

వర్షాలకు ఇటుక పరిశ్రమ కుదేలు

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండలంలో జరుగు తున్న ఇటుక పరిశ్రమ అకాల వర్షాలకు కుదేలయింది. ఈ

వర్షాలకు తడిసిన ఇటుక

ఏడాది జనవరి నుంచి చేపట్టిన ఇటుక తయారీలో ఇప్పటి వరకు రెండు విడతలుగా కురిసిన వర్షానికి యజమానులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఇప్పటికే పెరిగిన రా మెటీరియల్‌తో అవస్థలు పడుతుండగా అకాల వర్షం మరింత నష్టాలకు గురిచేస్తోందని వాపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పచ్చి ఇటుక తడిసి ముద్దయ్యింది. దీంతో యజమానులకు ఏమి చేయాలో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కూలీలకు ఉపాధి కూడా పోయిందని వాపోతున్నారు.

విద్యుత్ ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అనంతపురం జిల్లాకు చెందిన ఎం శ్రీనాథ్(26) అనే యువకుడు పాత డ్రిప్ పైపులు కొనుక్కునే వ్యాపారి. తన వ్యాపారం కోసం మండలంలోని గుర్రపుశాల గ్రామానికి వచ్చాడు. మంగళవారం ఉదయం 6.30 గంటలకు ఒక రైతు పొలంలో ఉన్న పాత డ్రిప్ పైపులను కొనుగోలు చేశాడు. ఆటో కరెంటు స్తంభం పక్కనే ఉన్న లైన్ కింద ఉన్న విషయం గమనించకుండా ఆటోను వెనుకకు పోనిచ్చాడు. దీంతో ఆటోకు కరెంటు తీగలు తగిలాయి. విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ జి కోటయ్య సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

మలేరియా నివారణకు కృషి

అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మలేరియా వ్యాధి నివారణకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు ప్రకాశం భవనం వద్ద అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుందని, మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజల్లో ఈ వ్యాధి పట్ల అవగాహనా కల్పించడం కార్యక్రమ ముఖ్యఉద్దేశమన్నారు. మలేరియా దోమ కాటుతో సంక్రమిస్తుందని, మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుందన్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తికి ఇది ప్రాణాంతకమవుతుందన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహార నియమాలు పాటించాలని, మంచి ఆరోగ్యం కోసం వ్యాయామం చేయాలని కలెక్టర్ సూచించారు. అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, అదనపు వైద్య ఆరోగ్యశాఖధికారులు, జిల్లా మలేరియా అధికారి ఎ.జ్ఞానశ్రీ, ప్రోగ్రాం అధికారులు ఎఎన్ఎంలు, ఆశలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి కట్టించుకున్న

డబ్బులకు లెక్కలు చెప్పండి

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

టిడ్కో గృహాల వద్ద మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సెల్ఫీ ఛాలెంజ్ చేయడం కాదని, ప్రజల నుంచి కట్టించుకున్న డబ్బులకు లెక్కలు చెప్పాలని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఐదో డివిజన్ గోపాలనగరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకర్లతో మాట్లాడారు. టిడ్కో ఇళ్ల పేరుతో నగరానికి చెందిన 14 వేల మంది ప్రజల నుంచి డబ్బులు కట్టించుకొని.. నాలుగు వేల ఇళ్లు కట్టి, అవి కూడా పూర్తి నిర్మాణాలు చేయకుండా మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సెల్ఫీ ఛాలెంజ్ చేయడం సిగ్గుచేటని బాలినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వ హయంలో ప్రజల వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించుకొని నాలుగు వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి.. అవి కూడా పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇళ్ల కోసం కట్టించుకున్న డబ్బులు తిరిగి చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. యరజర్ల వద్ద పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇద్దామని ఏర్పాటు చేస్తే పేదలకు స్థలాలు ఇవ్వకుండా కోర్టులను ఆశ్రయించింది మీరు కాదా.? అని

మాట్లాడుతున్న బాలినేని

ప్రశ్నించారు. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కట్టిస్తామని పేర్కొన్నారు. రైతులకు ముందుగానే డబ్బులు ఇచ్చి పొలాలు తీసుకొని పేదలకు స్థలం ఇవ్వడమే కాకుండా ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. తాము మంచి పనులు చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు మెచ్చి జగనన్నే మా భవిష్యత్తు కుటుంబంలో కోటి కుటుంబాలు చేరడం జగన్ పనితీరుకు నిదర్శనమని చెప్పారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా ముధుసూదన్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

సౌత్ ఇండియన్ అండర్-17 జట్టుకు

నలుగురు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-చెరుకుపల్లి

అండర్-17 సౌత్ ఇండియన్ క్రికెట్ టెన్నిస్ బాల్ జట్టుకు మండల పరిధిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారు. అనంతపురం జిల్లాలో నిర్వహించిన టెన్నిస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన నలుగురు పాఠశాల విద్యార్థులు సౌత్ జోన్ జట్టుకు ఎంపికవడం అభినందనీయమని ఐడిపిఎస్ చైర్మన్ పైనం ఏడుకొండలరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపికైన నలుగురు విద్యార్థులను ఆయన అభినందించారు. బి.రాఘవ నాని, వి సాత్విక్ రెడ్డి, వి గౌతమ్, సుహాస్ ప్రిన్స్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచిపేరు తీసుకురావాలని చైర్మన్ ఏడుకొండలురెడ్డి కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ నార్గిన్ క్యాడి, కోచ్ వర్ధన్‌రెడ్డి, నాంచారయ్య తదితరులు అభినందించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో

జాప్యం చేయొద్దు

- మరో చలో విజయవాడకు ఈ ఉద్యమం
- ఏపీ జేఏసీ అమరావతి సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని అలుసుగా తీసుకొని సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో జాప్యం చేస్తే మాత్రం ఈ ఉద్యమం మరో ఛలో విజయవాడ ఉద్యమానికి దారి తీస్తుందని ఏపి జేఏసీ అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఏపిజెఏసి అమరావతి ప్రకాశం జిల్లా చైర్మన్ కష్టమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి.. నేటికి నాలుగేళ్లు అవుతున్నా ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని రెగ్యులైజేషన్‌కు అర్హత సాధించని ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ శాలరీ అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు కాంట్రాక్టు ఉద్యోగికి ఏమైనా జరిగితే ఎటువంటి పరిహారం ప్రకటించకపోవడం దారుణమన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగంలో పదోన్నతులు కల్పించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగి ఎవరైనా చనిపోతే వారి వారసులకు అదే ఉద్యోగాన్ని కారుణ్య నియామకంలో చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌లలో రాష్ట్రంలో పనిచేసే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లా పిఆర్‌సి, ఇతర అలవెన్స్ అందించాలన్నారు.

ధర్నాలో పాల్గొన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

వారు కూడా రాష్ట్ర ప్రభుత్వంలో భాగమేనని వారిలో భరోసా నింపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వారికి అందించే అలవెన్సులు నేరుగా వారికే జమ చేయాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ప్రకటన చేసినప్పటికీ జీతాలు పెంపు ఊసే లేదని ఎద్దేవా చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచి సీనియార్టీని బట్టి వార్షిక ఇంక్రిమెంట్ ఇస్తూ చేసే ఉద్యోగంలో వారిని ప్రోత్సహిస్తూ మంచి ఫలితాలు తీసుకుని వచ్చేలా చూడాలన్నారు. ఉద్యోగుల చెల్లించాల్సి బకాయిలు, పెండింగ్ డిఏలు, కొత్త డిఏలు, ఈహెచ్ యస్, జీతాలు/పెన్షన్లు 1 వ తేదీనే ఇవ్వాలన్న డిమాండ్లపై ఉద్యమం సాగుతుందన్నారు. ఆర్టీసి విలీనం అనంతరం పిటిడి ఉద్యోగులు వస్తున్న ఇబ్బంది పరిష్కరించాలని, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పైన ప్రభుత్వం వైఖరి వెల్లడించాలన్నారు. ఈ నెల 28న భవిష్యత్ కార్యాచరణను ఉద్యోగసంఘాలు, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న రౌండు టేబుల్ సమావేశంలో నిర్ణయాలు ప్రకటిస్తామని పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయూనియన్ రాష్ట్రఅధ్యక్షులు ఆల్ఫ్రెడ్, జిల్లా అధ్యక్షుడు విశ్వరూపచారి, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ప్రసన్న కుమార్, విఆర్ఏల అధ్యక్షులు బ్రహ్మయ్య, గ్రామ, వార్డు సచివాలయ ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ ఐ.ఆంజనేయులు, ఆర్టీసి ఇ.యు నాయకులు నాగేశ్వరరావు, వాకా రమేష్, బెజవాడ రవి, ఏఐటియుసి జిల్లా నాయకులు కొత్తకోట వెంకటేశ్వరరావు, ఆర్ట్ వర్క్ పీఈటి టీచింగ్ స్టేట్ ప్రెసిడెంట్ సైకం శివకుమారి రెడ్డి , శాప్ కోచ్‌పి. వేణు , రిటైర్డ్ ఎంప్లాయిస్ టౌన్ ప్రెసిడెంట్, రఘురామరెడ్డి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు వేణు, నాల్గో తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి డేనియల్, కలెక్టర్ కార్యాలయ అధ్యక్షుడు ఊతకోలు శ్రీనివాసరావు, అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'లో

ఎక్కువ పనిదినాలు కల్పించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఉపాధి హామీ చట్టంలో కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి అన్నారు. మంగళవారం బాపట్ల మండలంలోని నరసాయపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలను ఆమె కలిశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రతి 15 రోజులకు ఒకసారి వేతనాలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి రూ.30 వేల కోట్ల బడ్జెట్ కోత విధించిందన్నారు. కూలీలు పనిచేసే చోట ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా గతంలో ఉన్న బెనిఫిట్స్ అన్నీ ఎత్తివేశారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ ఫోటో సిస్టం ద్వారా కూలీలకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు. చాలా చోట్ల సిగ్నల్స్ ప్రాబ్లం వల్ల ఫొటో యాడ్ కాకుంటే ఆ రోజు కూలి నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఫొటో యాప్‌ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కూలీలకు కనీస వేతనం 350 రూపాయలు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్,

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

సీనియర్ నాయకులు, ఎన్.కోటేశ్వరరావు, ఉపాధి కూలీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి

బాపట్ల: బాపట్లలో అమరజీవి కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి స్మారక విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి తెలిపారు. మంగళవారం బాపట్ల పట్టణం ఉప్పరపాలెం పార్టీ శాఖ సభ్యులతో రమాదేవి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పరపాలెంలో ఎన్నో కుటుంబాలు కమ్యూనిస్టు విధానాలకు కట్టుబడి పలు ఉద్యమాల్లో పాల్గొన్నాయని తెలిపారు. బ్రిటిష్ కాలంలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో ప్రధాన భూమిక నిర్వహించిన చివుకుల శేషశాస్త్రికి ఆశ్రయం కల్పించి కాపాడుకున్న ఘనత ఉప్పరపాలెం ప్రాంత కమ్యూనిస్టులకే దక్కుతుందని గుర్తు చేశారు. శేషశాస్త్రి కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను గ్రంథస్తం చేసి విలువైన సమాచారాన్ని పుస్తకాల ద్వారా పొందుపరిచి రానున్న తరాలకు కమ్యూనిస్టుల ఉద్యమస్ఫూర్తిని తెలియజేసేందుకు స్మారక కేంద్రం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తమవంతు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి బీటి రెడ్డి, శాఖ కార్యదర్శి మహబూబ్ సుభాని, పార్టీ సభ్యులు సుబ్బారెడ్డి, భోగిరెడ్డి జయరామిరెడ్డి, రాజా రమేష్ పాల్గొన్నారు.